# కంచె

కట్టా రామ్‌బాబు



డాక్టరు మూర్తి హాస్పిటల్‌కు వచ్చేసరికి జనంఎక్కువగానే ఉన్నారు. కొంతమంది బల్లలమీద కూర్చున్నారు. మరికొంతమంది స్తంభాం ఆనుకుని నిలబడి కబుర్లు చెప్పుకుంటున్నారు. డాక్టరుగార్ని చూసినవెంటనే కూర్చున్నవాళ్ళంతాపైకిలేచి నిలబడ్డవాళ్ళతోపాటు నమస్కారం చేశారు. మూర్తివాళ్ళ వంక చూడకుండానే లోపలికొచ్చి తన గదిలో కూర్చున్నాడు.

ఇంటిదగ్గరనుంచీ నడిచే వచ్చేడేమో వళ్ళంతా చిరాగ్గావుంది. జీప్ రిపేర్‌కెళ్ళడంతో నడిచేరావలసివచ్చింది. విసుగ్గా ఒకసారివాచీవంక చూశాడు పదకొండు దాటింది కాంపౌండర్ని పిలిచి ఒక్కొక్కరిని పంపమనిచెప్పాడు. ఒకరు తర్వాత ఒకరువస్తున్నారు. ఒకరు కడుపునొప్పని, ఇంకొకరు జ్వరమని, మరొకరు తలనొప్పని చెపుతున్నారు. వాళ్ళుచెప్పేది వినీవిననట్లే వాళ్ళదగ్గరున్నచీటీలమీద ఏదో వ్రాసి కాంపౌండరు దగ్గరకు పంపిస్తున్నాడు. అన్ని జబ్బులకీ ఆ హాస్పిటల్లో ఒకటేమందు కాబట్టి రోగులదగ్గరున్న సీసాలో ఎర్ర నీళ్ళుపోసి కాంపౌండరుపంపేస్తున్నాడు. ఆడవాళ్ళకు నర్సు, మగవాళ్ళకి కాంపౌండరు మందులిస్తున్నారు. వచ్చేవాళ్ళువస్తున్నారు. పోయేవాళ్ళు పోతున్నారు. సమయం పన్నెండు గంటలు దాటింది.

పనికుర్రాడు ఫ్లాస్కు తెచ్చి డ్రాయరు మీద పెట్టాడు.

"అమ్మగారు మిమ్మల్ని పెందలకడా రమ్మన్నారు" అన్నాడు అక్కడేనిలబడి.

"ఇంటికిరాక యిక్కడే చస్తాననుకుందా" అసలేచిరాగ్గావున్నాడేమో వాడిమీద మండిపడ్డాడు. బిక్కముఖం వేసుకుని వెళ్ళిపోయాడు పనికుర్రాడు. కాంపౌండరును పిలిచిఎవరినీ కాస్సేపు పంపవద్దన్నాడు డాక్టరు మూర్తి. సరేనని కాంపౌండరువెళ్ళిపోయాడు. ఫ్లాస్కులో కాఫీపోసుకుని మెల్లిగాసిప్‌చేస్తున్నాడు.

పట్నానికి పదిమైళ్ళదూరంలో వున్న ఒక పల్లెటూళ్ళో పి. హెచ్. సెంటరుకి డాక్టరుగావచ్చాడు మూర్తి. నాలుగైదు వూళ్ళకు అదొక్కటే హాస్పిటలు. ఒక పాడుపడ్డ యింట్లో వున్న హాస్పిటలును చూసినవెంటనేముఖం చిట్లించుకున్నాడు మూర్తి. ఆ హాస్పిటలుకు రెండవ డాక్టరును ఎందుకో యింకా వెయ్యలేదు. అందువల్ల ఫామిలీప్లేనింగ్ విభాగం కూడా మూర్తే చూడవలసివస్తుంది. యింకా ఆ హాస్పిటల్లో ఒక కాంపౌండరు, ఇద్దరునర్సులు ఉన్నారు. ఒక నర్సెప్పుడూ వూరిమీదే తిరుగుతుంది. ఒకజీప్‌కూడావుంది. ఆ జీప్‌మీదే రోజూ మూర్తి హాస్పిటలుకు వస్తాడు. డాక్టరు మూర్తికి ముప్పైఏళ్ళ వయసుంటుంది. అందంగా కాకపోయినా ఆకర్షణీయంగా బలంగావుంటాడు. కానీ అతనికి కోపం ఎక్కువ రోగులమీద విసుక్కుంటాడు. కాంపౌండరు, నర్సులమీద సరేసరి. మనిషికెంత కోపంవున్నా కేసులు బాగా బాగుచేస్తాడనే నమ్మకంవుండటంవల్లను, ఆ వూళ్ళో మరొకడాక్టరు లేకపోవడం వల్లనుఎక్కువగా రోగులు వస్తూవుంటారు. ఆ వూళ్ళోంజాధికారినుంచిబిక్షాధికారివరకు తనదగ్గరకువచ్చి తీరవలసిందే అనేగర్వం మూర్తిలోవుంది. హాస్పిటలుకు అరమైలు దూరంలో ఒక చౌదరిగారింట్లో భార్యాపిల్లలతో సహా అద్దెకుంటున్నాడు మూర్తి ఆ వూరికి వచ్చి రెండుసంవత్సరాలు దాటింది. ఊరిలోని మోతుబరిరైతులంతాఅతన్ని గౌరవంగా చూడటమేకాకుండా అన్ని విధాలలోటు లేకుండాచూస్తారు.

కాఫీకప్పుడ్రాయరుమీదపెట్టి అప్పుడే వచ్చిఎదురుగా నిలబడ్డ నర్సువంక

చూసాడు. ఆమె ఉదయం ఎనిమిది గంటలకు హాస్పిటలుకువచ్చి సంతకంచేసి రోజుకో గ్రామం చొప్పున వెళ్ళి ఆ గ్రామంలో వున్నగర్భవతులకు సలహాలిస్తూ పిల్లలెక్కువగావున్నవాళ్ళని ఆపరేషను చేయించుకోమని, ఎక్కువమంది పిల్లలుండటంవల్లవచ్చేసాధక బాధలను వివరిస్తూ ఎవరెవ్వరుఆపరేషన్లు చేయించుకుంటారో నోట్ చేసుకుని మధ్యాహ్నానికి హాస్పిటలుకు వస్తుంది.

"ఏమిటి విశేషాలు" అన్నాడుమూర్తి.

"మీరు వెళ్ళమన్న విలేజికి వెళ్ళాను సార్. అవ్వాళ్ళో చాలామంది ఆపరేషనంటే భయపడుతున్నారు. మాలపల్లి, శెట్టిబల్లీపేట వాళ్ళుమాత్రం చేయించుకుంటామని అన్నారు. వాళ్ళమొత్తానికి దజనుమంది వుండొచ్చు. అగ్రహారం వాళ్ళుమాత్రం చేయించుకో వన్నారు. రాజుపాలెంవాళ్ళు మీతో సంప్రదించి చేయించుకుంటామన్నారు" అందివర్ష.

"అగ్రహారం వాళ్ళు ఎందుకువద్దంటున్నారు"






"నేను ఆపరేషనుపేరెత్తేసరికి జంధ్యాలు సవరించుకుంటూ కుటుంబనియంత్రణ పాటించడంవల్ల పాపాలు వస్తాయంటూ వాళ్ళుచదివే శాస్త్రాలు అన్వయిస్తూ మరీచెప్పుకొచ్చేసరికి నాకు చిరాకెత్తి వచ్చేశాను" అంది నవ్వుతూ.

"ఏడ్చారు, ఆపరేషను చేయించుకోకుండా కుటుంబాలను గొర్రెలమందల్లా పెంచేసి వాళ్ళకి కూడూ గుడ్డాలేకుండా చేద్దామనా వాళ్ళవుద్దేశం" కోపంగా అన్నాడు.

"వాళ్ళువున్నవాళ్ళలా కన్పిస్తున్నారు సార్" అందివర్ష.

"ఎంతవుంటేమాత్రం తల్లీ పిల్లల ఆరోగ్యం పాడయిపోతుందికదా. నేను చెప్పిచూస్తాలే. అఁ అన్నట్టు వాళ్ళు ఆపరేషనుచేయించుకోడానికి ఎప్పుడొస్తామన్నారు".

"రెండుమూడు రోజుల్లో వస్తామన్నారు"

"జీప్‌బాగయ్యాక రావాలిగా వాళ్ళని తీసుకురావడానికి అదొచ్చాక చూదాచ్చులే. సరే నువ్వెళ్ళు."

"సార్"

తలపైకెత్తి ఆమెవంక చూసాడు.

"ఈ పూటనాకు శలవుయిప్పించాలి" అందామె.

"ఎందుకు?" విసుగ్గా అన్నాడు.

మా అమ్మకు జ్వరంగా ఉందిసార్. యింటిదగ్గర ఎవరూలేదు. ఎలావుందో ఏమోనేను ప్రొద్దుటవచ్చేశాను" దీనంగా అంది.

ఏ కళనున్నాడో ఏమో సరే నన్నాడు. నువ్వెళ్ళిపోతే యిక్కడపనంతా ఎవరు చూస్తారంటూ రెండు చివాట్లుపెట్టి పంపాడు.

ఆమె ఆశ్చర్యపోయింది డాక్టరు శలవు గ్రాంటుచెయ్యడంచూసి. ఎప్పుడు శలవు అడిగినా గ్రాంటుచేసిన పాపాన లేదు. నిజానికామె వాళ్ళమ్మకు జ్వరమొచ్చిందని అబద్ధమాడింది. అలా అడిగితేగాని శలవివ్వడని. ఉదయమే వాళ్ళాయన వచ్చాడు. ఆమెకు క్రొత్తగా

వెళ్ళయింది. అతను ప్రక్క వూళ్లో టీచరుగా పనిచేస్తున్నాడు. మధ్యాహ్నం వాళ్ళిద్దరూ పట్నం సినిమాకు పోవాలని నిర్ణయించుకున్నారు. ఉదయమే ఆమె డ్యూటీకి రాకూడదనుకుంది కాని డాక్టరు సంగతి తెలిసి రాక తప్పలేదు. డాక్టరు పర్మిషను యివ్వడంతో ఆమె సంతోషంగా వెళ్ళిపోయింది. కాంపౌండరును పిలిచి యింకా ఎంతమందిఉన్నారో అడిగాడు.

"చాలామంది ఉన్నారు సార్"అన్నాడు కాంపౌండరు.

"సరే వాళ్ళని పంపు"

కాంపౌండరు వెళ్ళిపోయాడు.

వెధవరోగాలు వీళ్ళూను. రోజూ తెగ పుట్టుకొస్తున్నారు. వూరికే మందిస్తుంటే ఎక్కడలేని రోగాలన్నీ వీళ్ళకే వస్తాయి. విసుక్కున్నాడు.

ఒక్కొక్కరే వచ్చి పోతున్నారు. అందరూ పూర్తయ్యేసరికి నాలుగు గంటలు దాటింది.

ఒకసారి దీర్ఘంగా నిట్టూర్చాడు.

'మాధవి కెలావుందో?'

ప్రొద్దుట తను వచ్చేటప్పుడు నీర్సంగా వుండి లేవనేలేదు. సాయంత్రం తొందరగా రమ్మని కబురుకూడా పంపింది.

యింటికెళ్ళడానికని లేచాడు.

"బాబుగారూ"

గుమ్మందగ్గర నిలబడ్డాడు నర్సయ్య.

నర్సయ్య తన యింటి యజమాని దగ్గర పనిచేస్తూ వుంటాడు.

"ఏం" అతనివంక చూసి విసుగ్గా అన్నాడు.

"మాకోడలు పొద్దుటినుంచీ నొప్పుల్తో బాధపడుతుంది బాబూ మీరోసారొచ్చి సూడండి బాబు"

"ప్రొద్దుటినుంచీ బాధ పడుతుంటే యిప్పుడేమిటి రావడం" సింహంలా గర్జించాడు.

"ఏటోబాబు నొప్పులొస్తుంటే పురుడొచ్చేత్తాదనుకున్నాంగాని యింత బాద పడతదనుకోలేదు."

"ఎలాగూ యింతసేపున్నారు గదా యింకొంచెంసేపాగితే సరి ఏకంగా పురుడొస్తుంది."

"అలా అనకండి బాబూ నొప్పుల్తో అది సచ్చిపోయేలాగుందండి మీరు రావాలి బాబూ" దీనంగా అడుగుతున్నాడు.

"నీ కొడుకేమయ్యాడు?"

"అడు పొద్దుటే పనిలోకెళ్ళిపోయాడండి. అదెల్లిపోయింతర్వాతే దీనికి నొప్పులారంభమయ్యాయి."

"యిది ఎన్నో కాన్పేమిటి?"

"మూడోది బాబూ"

"ఏం? యిద్దరు పుట్టింతర్వాత ఆపరేషను చేయించుకోవాలని నీ కొడుక్కి తెలియదా" కోపంగా అన్నాడు.

"ముందు పుట్టినోళ్ళిద్దరూ మగాళ్లే బాబూ. ఆడపిల్ల పుట్టింతర్వాత సేయించు కుందా మనుకుంటున్నాడండి."

"ఊఁ ముందు పుట్టినవాళ్లు ఉద్ధరించేసారు. యింక పుట్టబోయేది ఉద్ధరిస్తుంది" ఈ మాటలు మెల్లిగానే అన్నాడు. నర్సుని పిలిచి నర్సయ్య కూడా వెళ్ళమన్నాడు. తను వెనకాల వస్తానని చెప్పాడు. నర్సయ్య బాగ్ తీసుకుని వెంటబెట్టుకుని వెళ్లాడు.

కాంపౌండరును పిలిచి అయిదింటికి హాస్పిటలు మూసేసి యింటికి పొమ్మన్నాడు. మూర్తి నరసయ్యయింటికి చేరుకునేసరికి నర్సయ్య, వాడికొడుకు యిద్దరు గుమ్మందగ్గర నిలబడివున్నాడు వాళ్ళిద్దరూ డాక్టరుగార్ని చూసినవెంటనే పరుగెత్తుకొచ్చారు.

"ఎలా వుందేమిటి?" వాళ్లనడిగాడు మూర్తి.

"ఏమో బాబూ నరసమ్మగారు లోపలున్నారు.

డాక్టరు మాటలువిని నర్సు బయటికి వచ్చింది.

"ఆమెకు బ్లీడింగ్ అవుతుందిడాక్టర్" అంది నర్సు యిద్దరూ లోపలికెళ్ళారు.

లోపలెవరో యిద్దరు ఆడవాళ్లున్నారు. నర్సయ్యకోడలు మంచంమీద నొప్పులతో మెలికలు తిరిగిపోతుంది. ఆమె ముఖంవంక చూశాడు మూర్తి. తెల్లగా పాలిపోయిన ముఖంతో అస్థిపంజరంలా వుందామె. చేతులు, కాళ్లు యీనెపుల్లల్లా వున్నాయి. ఒంట్లో అసలుబలంలేదు. నొప్పులకు తట్టుకోలేకపోతుంది. కొద్దిగా బ్లీడింగు అవుతుంది.

"ఎవరన్నా ఏమన్నా చేశారేమిటి" ఆడవాళ్లిద్దరివంక చూసి కోపంగా అన్నాడు.

వాళ్ళిద్దరు ఒకరిముఖం ఒకరు చూసు



"బంగారక్క"లో శ్రీదేవి, రమాప్రభ

కున్నారు.ముందువాళ్ళని బయటికిపొమ్మ
నివర్పుతో "పల్లో బలంలేదు బలానికి
యింజక్షనిస్తాను ముందా చీర మార్పించు"
అన్నాడు. బయటికి వచ్చి బేగ్‌లోని
సిరంజి, బాటిలు తీసాడు నర్సు ఆమెకు
చీర చుట్టపెట్టి డాక్టరును పిలిచింది.

మూర్తి ఆమెకి యింజక్షనిచ్చాడు.
ఆమె కొద్దికొద్దిగా మూలుగుతుంది.
"ఏం పర్వాలేదు కొద్దిసేపట్లో పురుడౌ
తుంది" అనిచెప్పి గుమ్మంలో వాళ్ళేసిన
బల్లమీద కూర్చున్నాడు.

నర్సు ఆమెదగ్గిరే లోపలకూర్చుంది.

అలా అరగంటవరకు అమె బాధ
పడుతూ నేవుంది.

అప్పుడప్పుడు మూర్తి అమెనుచూసి
వస్తున్నాడు. బయట నర్సయ్య వాలూకు
వాళ్ళంతా కంగారు పడుతున్నారు.

"అమ్మో" అనే కేక 'కార్ కార్'
మంటూ పంటిపిల్ల ఏడుపు ఒకసారి
వినిపించాయి. నర్సు గబగబా బయటికి
వచ్చింది.

"ఆడపిల్ల. తల్లికి స్పృహ తప్పింది"
అంది నర్సు.

గబగబా లోపలికి నడిచాడు మూర్తి.
అతనివెనకాలే నర్సయ్య, వాడి భార్య,
కొడుకుకూడా వెళ్ళారు. వాళ్ళ ముఖాల్లో
భయం గోచరిస్తుంది.

బాగా బలహీనంగా వుండేమో పురు
డొచ్చిన వెంటనే ఆమెకు స్పృహ
తప్పింది.ఏమీ పర్వాలేదనిచెప్పి ఆమెకు
ఇంజక్షనిచ్చాడు. పావుగంట తర్వాత
ఆమెకు స్పృహవచ్చింది.

వాళ్ళందరి ముఖాల్లోనూ సంతోషం
వెల్లివిరిసింది.

"మీమేలు జన్మలో మరిచిపోలేం
బాబూ. దేవుళ్ళావచ్చి కాపాడారు. మా
కోరిక తీరింది బాబూ, మా షోడికి ఆప
రేషను చేసెయ్యండి" అన్నాడునర్సయ్య
ఆనందంగా.

మూర్తి నవ్వుతో కాస్సేపు అక్కడే
వుండి అన్నీ పూర్తిచేసుకు పొమ్మ
న్నాడు.

డాక్టరు మూర్తి బయటికి వచ్చేసరికి
కొంచెం చీకటిపడింది. టైము చూసు
కున్నాడు, ఆరు కావస్తుంది.

"ఇంతకంటే ఎక్కువ ఇచ్చుకోలేం
బాబూ" నర్సయ్య పదిహేను రూపా
యల్ని మూర్తిచేతిలో పెట్టాడు.

నర్సయ్యవంక అదోలాచూసి అవి
తీసుకుని జేబులో పెట్టుకున్నాడు. బాగ్
తీసుకుని యింటికి బయలు దేరాడు.

బాగ్ తేవడానికి నర్సయ్య వస్తానన్నా
వద్దని వారించాడు

'మాధవి లేచిందో లేదో, పిల్లలతో
అత్తగారు ఎలా వేగుతుందో.'

వీధిలో ట్యూబులైటు వెలుగుతుంది.



పిల్లలు వీధిలో ఎదురుగా కూర్చు
న్నారు.

దూరాన్నుంచిచూసిన మూర్తి ఆశ్చర్య
పోయాడు. పిల్లలంత కామ్‌గా వుండటం
అతనెప్పుడు చూడలేదు. రోజూ ఈసమ
యంలో ఎంత హడావిడి కావాలంటే
అంత హడావిడి చేసేవారు. వీధిలో
కర్రుమెట్టేసరికి లోపలినుంచి మూలుగు
వినిపిస్తుంది. లోపలింకా నలుగురైదు
గురు అడవాళ్ళున్నట్టున్నారు. తండ్రిని
చూసినవెంటనే నలుగురుపిల్లలు "డాడీ!
డాడీ!" అంటూ చుట్టుముట్టేసారు.

"ఏమయిందమ్మా" అన్నాడు కంగా
రుగా.

"అమ్మ పొద్దుటినుంచి లేవలేదుడాడీ
మధ్యాహ్నంనుంచి కడుపులో నెప్పంటూ
కేకలు పెట్టేసింది డాడీ" అంది పెద్ద
మ్మాయి తన చక్రాల్లాంటి కళ్ళు
త్రిప్పుతూ.

మూర్తికి నలుగురు పిల్లలు, నలు
గురూ ఆడపిల్లలే. పెద్దది రజని ఎనిమి
దేళ్ళది; రెండు [illegible] ఆరేళ్ళు, మూడు
రాణీ [illegible]దేళ్ళు, ఆఖరిదిచంటి రెండేళ్ళు.

గబగబా లోపలికెళ్ళాడు, ఎదురుగా
అత్తగారు కనిపించింది,

"మాధవి కెలా వుందండి" ఆతృతగా
అడిగాడు.

"ఏంబాబూ వెళ్ళిపోయిందంది యింట్లో
వుంద నేనంగతే మరిచిపోయావా" నిష్టూ
రంగా మాట్లాడింది, అమె కంట్లో నీరు
నిలిచింది.

"యింతకీ ఏమయిందండీ"

''ఏమవుతుంది, నాలుగు గంటల
నుండీ నొప్పులు ప్రారంభమయ్యాయి.
సహజమేకదా అనుకున్నాము. అలా
గంటవరకు బాధపడింది, ఆ తర్వాత
ఎక్కువయ్యాయేగాని పురుడు రాలేదు నీ
కోసం కబురుపంపితే హాస్పిటలుకూ సే
పారట. పోనీ నర్సులైనా యిళ్ళదగ్గ
రుంటారేమోనని కబురంపితే వాళ్లూ
లేరు, బిడ పురుడు రాక నానా యాతన
పడుతుంది ...."

ఆవిడమాటలు వినిపించుకోకుండానే
మాధవివున్న గదిలోకెళ్ళాడు, లోపల
నలుగురారవాళ్ళు మాధవి మంచంచుట్టూ
కూర్చునివున్నారు, మూర్తినిచూసి వాళ్ళు
బయటికి వచ్చేశారు. మాధవి మంచం
మీద నొప్పులతో బాధ భరించలేక
పోతోంది.

''మాధవీ!" ప్రేమగా పిలిచాడు.

అమె కళ్ళువిప్పి చూసింది.

''ఏమండీ వచ్చారా, ఈ బాధతో
చచ్చిపోతున్నానండీ .... అబ్బా! అయ్యో
బాబోయ్" మాట్లాడలేకబాధతో మెలికలు
తిరిగిపోతోంది.

మూర్తి గబగబా యింజక్షనిచ్చాడు
కాస్సేపు ఆమె మాట్లాడలేదు, ఒకసారి
మాధవి ముఖంవంక చూశాడు.

లోపలికిపోయిన బుగ్గలు, కాంతిలేని కళ్లూ....

ముఖం తిప్పుకున్నాడు.

పెళ్లయిన క్రొత్తలో ఎలా వుండే మాధవి ఎలా అయిపోయింది. మళ్ళీ నొప్పులు ప్రారంభమయ్యాయి. ఆ నొప్పులకు తట్టుకోలేకపోతున్నాదామె.

మూర్తి అంతా పరీక్షించి చూసాడు. మామూలుగా పురుడొచ్చే విధానం కన్పించలేదు. ఆపరేషను చెయ్యాలి, ఎలా?

ఆపరేషను తను చెయ్యగలడు గాని ఆస్పిటల్లో తగిన సామగ్రీను, మందులు లేవు. తనీకం ఒకలేడీడాక్టరు సహాయం కావాలి. తనీవూరొచ్చిన రెండు సంవత్సరాల్లోను యిటువంటి కేసు తగల్లేదు.

యిప్పుడెలా?

పట్నం తీసుకెళ్ళాలి.

గడియారంఎనిమిదిగంటలుకొట్టింది, బయటంతా చీకటిగావుంది.

ఇంతరాత్రిలో పట్నం ఎలావెళ్ళాలి. జీప్‌కూడాలేదు. రిపేర్‌లో వుంది. ఈ పూళ్ళో గుర్రంబళ్ళు దొరుకుతాయా అంటే అదీలేదు. చౌదరిగార్కి రెండెడ్ల బండివుంది ఆ బండిలో వెళితే తెల్లారుతుంది. అంతవరకు మాధవి నొప్పులతో భరించగలదా.

తనుడాక్టరు ఎంతోమంది ప్రాణాలు కాపాడాడుకానీ యిప్పుడు తనస్వంత భార్యను రక్షించుకోలేకపోతున్నాడు.

ఒకసారి—

"మనకే ఇద్దరుపిల్లలు చాలండి" అంది మాధవి.

"ఏం పిల్లలంటే అప్పుడే మొహం మొత్తిందా"

"ఛ! అదికాదండీ. ఈ రోజుల్లో యిద్దరు పిల్లలకంటే ఎక్కువ వద్దని మీ డాక్టర్లేగా చెపుతున్నారు. అయినా మన కిద్దరు చాలదేమిటి"

"చూడు మాధవీ! యిప్పుడున్నవాళ్ళు యిద్దరు ఆడపిల్లలు. మనకు మగపిల్లవాడు కావాలి. అప్పటివరకు మనం పిల్లలొద్దు అనేమాట అనకూడదు."

"చూడండి. యిద్దరుపుట్టాక నేనెలా తయారయ్యానో. నా ఆరోగ్యం కూడా అంతబాగోలేదండి. మీరు చేయించుకోకపోయినా నాకయినా చేసెయ్యండి. పిల్లలెక్కువయితే సంసారంబాధ మొయ్యలేమండి" దీనంగా అంది.

"పోర్నుయీ! యిటువంటి ప్రసంగం యింకెప్పుడూ తేకు. నీ ఆరోగ్యం సంగతి నేను చూసుకుంటాను. నేను డాక్టర్ని. ఆ విషయం మరిచిపో. మనకు [illegible] కాలం [illegible] వుంది. నేనింకా సంపాదిస్తున్నాను. మన పిల్లలభవిష్యత్తుకేమీ లోటులేదు. యికముందు యిటువంటివిచ్చి ఆలోచనలు పెట్టుకోకు. నేనుచెప్పినట్టు చెయ్యి" పీరి


# మీ భవిష్యత్తు అదృష్టకరమైనదా?



ఈ ప్రశ్న జ్యోతిష్కుడ్ని అడక్కండి మాటిమాటికి అడగండి. మీరు ప్రతిమాసం అయిదు రూపాయలుగాని లేక అటువంటివి రూపాయలు గాని పొదుపుచేయగలిగితే దాన్ని అనేక రెట్లు పెంచి మిమ్మల్ని గొప్ప అదృష్టవంతులుగా మార్చే ప్రణాళిక లెన్నో మా దగ్గరున్నాయి.

ఏ సందర్భానికైనా సులువుగా కావలసిన పెద్ద మొత్తాల్ని అందజేయడానికి అనుగుణ్యంగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు ఎన్నో ప్రణాళికల్ని రూపొందించింది. వాటిలో ఇవి కొన్ని.

రీ ఇన్వెస్ట్‌మెంట్ డిపాజిట్ ప్లాను

ఇది మీ పెట్టుబడిని నిర్ణీత వ్యవధిలో అనేక రెట్లు పెంచుతుంది.

ఆటోమేటిక్ క్యుములేటివ్ వెడ్డింగ్ డిపాజిట్లు

మీ పిల్లల వివాహానికి కావలసిన డబ్బు పొదుపు చేసేందుకు యిది సులభ మార్గం.

రికరింగ్ డిపాజిట్లు

ఈ ప్రణాళిక మీరు ప్రతినెలా పొదుపుచేసే చిన్నచిన్న మొత్తాల్ని కొన్నాళ్ళకు ఒక పెద్ద మొత్తంగా పెంచేందుకు సహాయం చేస్తుంది.

లాంగ్‌టర్మ్ బెనిఫిట్ డిపాజిట్లు

ఈ ప్రణాళికలో మీరు కట్టే ప్రతి మొత్తమూ (అంతకుమిగిలిన సొమ్ము కూడా) వడ్డీతో కలిపి మీకు తిరిగి అప్పజెప్పబడుతుంది.

పీటి వివరాలు మరింకెన్నో ఆకర్షణీయమైన ప్రణాళికల వివరాలు తెలుసుకోవాలంటే మీకు సమీపంలో ఉండే ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు శాఖను దర్శించండి. లేక మా ఆఫీసుకు వ్రాసి కరపత్రాలు తెప్పించుకోండి. "మీ సొమ్ము అభివృద్ధికి పదునాలుగు మార్గాలు" మీ కంటులో పడతాయి.

అవసరమైనంత డబ్బును మాత్రమే చేతు ఖర్చు పెట్టండి. మిగతా సొమ్మంతా మరేనాటికి పొదుపుచెయ్యండి.

PIN CODE FOR FAST MAIL

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

మా ఔన్నత్యానికి సేవే మా మిత్రుడు

IOB-1325

యస్‌గా వార్నింగిచ్చారు.

ఆ తర్వాత మాధవి మళ్ళీ పిల్లల పుట్టినమాట్లాడలేదు. మూర్తి తనకోరిక నెరవేరేవరకు ఎదురుచూస్తున్నారు.

మరోసారి—

"చూడు బాబూ! నేనునీకు చెప్పతగింది కాకపోయినా ఏదోపెద్దతనాన్ని చెప్తున్నాను. యిప్పటికే నల్గురుపిల్లలు పుట్టారు దాని ఆరోగ్యంకూడా అంతబాగోలేదు. యిప్పుడుఅయినా దానికిఆపరేషను చెయ్యిబాబూ" అందిఅత్తగారు.

"చూడండి! ఈ విషయంచెప్పవలసి వచ్చినందుకు నాకు బాధగావుంది మీరెప్పుడూ యిటువంటి విషయాల్లో జోక్యం కలుగజేసుకోకండి. ఏం చెయ్యాలో నాకు తెలుసు."

అల్లుడిమూర్ఖత్వం తెలిసి ఆమె ఏం మాట్లాడలేకపోయింది.

అన్నీఒక్కొక్కటి గుర్తుకు వస్తాయి మూర్తికి.

ఆవును అనాడు వాళ్ళుచెప్పినట్టు విని వుంటే యీనాటీపరిస్థితి కలిగేదికాదు.

"అమ్మా" మాధవి కేక.

ఉలిక్కిపడి మాధవిదగ్గరగా వెళ్ళాడు.

బాధతో మెలికలు తిరిగిపోతుంది. మళ్ళీ పరీక్షచేశాడు పరిస్థితి తారుమారి పోతుంది.

మళ్ళీ యింజక్షనిచ్చాడు. అయినా నొప్పులు తగటంలేదు. ఇక్కడుంటే లాభంలేదు. ఏలా అయినాపట్నం తీసుకెళ్ళాలి. పైకిలేచాడు చౌదరిగారితో చెప్పి బండి కట్టించడానికి. చౌదరిగారితో చెప్పి లోపలికొచ్చాడు. పిల్లలంతా మాట్లాడకుండా మంచంమీద కూర్చున్నారు. భోజనంచేశారోలేదో.

"నేను చచ్చిపోతున్నాను బాబోయ్ ఏమండీ మీకిది న్యాయంకాదండి. నన్ను చంపేయ్యండి నేనీబాధభరించలేనండి.... బాబోయ్"



"సీత గీత దాటితే" లో కవిత

మూర్తి కన్నుల్లో నీరుతిరిగింది.

"మాధవీనీకు తీరనిద్రోహంచేశాను. నా మూర్ఖత్వమే ఇటువంటి ఏదలిచింది. నేను డాక్టరుననే అహంభావం నా వల్ల కానిదేమీలేదనే గర్వం, మగపిల్లవాడు కావాలనేపట్టుదల నిన్ను బలిగొన్నాయి మాధవీ. చేనుకురక్షణగా వుండవలసిన కంచె చేనునుమేస్తే ఆ చేనుపరిస్థితే మిటో నాకిప్పుడు తెలిసింది. నిన్నెలాగయినా నేను బ్రతికించుకుంటాను మాధవీ...."

"మీ...తో నా కేమిటి" వనవి మాధవి విశ్రాంతిగా కళ్ళుమూసుకుని శాశ్వతంగా నిద్రపోతోంది.

మూర్తి అనుమానంగా ఆమె చెయ్యి పట్టుకుని చూసి, "మాధవీ" అని గట్టిగా అరిచి ఆమె మీదపడి ఏడుస్తున్నాడు.

అంతవరకు అటుగా చూస్తున్న మాధవితల్లి సంగతితెలిసి, "దేవుడోయ్! నా కూతుర్ని తీసుకుపోయావా .... పీకప్పుడే ఊపిరి ఆగిపోయిందా తల్లీ" గట్టిగా ఏడుస్తుందావిడ నేలమీదపడి.

పిల్లలంతా ఆయోమయంగా చూస్తున్నారు.

పిల్లలు భయపడతారని ఏడుస్తున్నావిడను అడవాళ్ళంతా బయటికి తీసుకుపోయారు.

నలుగురుపిల్లలూ తల్లి మంచందగ్గర కొచ్చారు.

"ఏంటాటి! అమ్మ నిద్రపోతుందా" అంది మూడో అమ్మాయి మూర్తివాళ్ళ వంక చూసాడు.

"ఎందుకుతాడీ! అమ్మమ్మ అంత గట్టిగాఏడుస్తుంది. అమ్మ నిద్దలమండి లేచిపోదూ" అంది ఆఖరుపిల్ల చంటి.

"అమ్మా మీ అమ్మను నేను చంపేశానమ్మా" వాళ్ళనలుగురిని కౌగలించుకుని బావురుమన్నాడు డాక్టరుమూర్తి.

ఎవరితోను సంబంధంలేనినక్షత్రాలు ఆకాశంలో మిణుకు - మిణుకు మంటున్నాయి.